# మహానాడును పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలి

**కోవూరు, మే5 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని కొడవలూరు మండలం రాచర్లపాడు గ్రామంలో ఉన్న కిసాన్ సెజ్‌లో మే నెల 27,28,29 తేదీల్లో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో మంగళవారం కోవూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడు 2026ను నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో నిర్వహించేందుకు ఆదేశాలు ఇవ్వడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ మహాసభలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మహానాడు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో ఘన విజయం సాధించేలా అందరూ ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎవరికి కేటాయించిన విధులు, బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలని దీనిని ఒక చాలెంజ్‌గా తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండలానికి సంబంధించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మహానాడును విజయవంతం చేస్తాం : మంత్రి నారాయణ

- మహానాడుకు నేడు భూమిపూజ - మహానాడుతో నెల్లూరుకు ప్రత్యేక గుర్తింపు
- రాష్ట్రం నలుమూలల నుంచి తరలిరానున్న పార్టీ శ్రేణులు - ఇఫ్కో వేదికగా వేగంగా సాగుతున్న ఏర్పాట్లు
- మంత్రులు,ఎంపీ,ఎమ్మెల్యేలు వెల్లడి

**కొడవలూరు,మే 5 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మక మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించనున్న మహానాడుకు సంబంధించి కొడవలూరు మండలంలోని ఇఫ్కో ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ** మహానాడు రాష్ట్ర రాజకీయాల్లో కీలక ఘట్టమని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించడం ఆనందంగా ఉందని, కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివస్తారని తెలిపారు. ఇందుకోసం కోవూరు నియోజకవర్గంలో 2,200 ఎకరాల భూమి ఉన్న ఇఫ్కో కిసాన్ సెజ్ స్థలాన్ని ఎంపిక చేశామన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పార్కింగ్, రవాణా, వసతి తదితర ఏర్పాట్లను సమగ్రంగా చేపడుతున్నామని వెల్లడించారు.

మహానాడు ద్వారా జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.6వ తేదీన జరిగే భూమిపూజ అనంతరం పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మరియు రూప్ కుమార్ యాదవ్, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి,కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తాళ్లపాక అనురాధ, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, ముంగమూరు శ్రీహరి రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి స్థానిక టీడీపీ ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ముంగిటకే నారాయణ వైద్యం

- మంత్రి నారాయణ సేవా సంకల్పం - రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం
- అమేథీ తరహాలో నెల్లూరులో సేవా యజ్ఞం - వెలుగులు నింపుతున్న ఉచిత వైద్య శిబిరాలు

**నెల్లూరు, మే 3, ప్రభాతవార్త -వైద్యం :** నెల్లూరు నగరంలో పేద ప్రజల ఆరోగ్యంపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. తాజాగా 51వ డివిజన్‌కపాటిపాలెంలో నిర్వహించిన నారాయణ నేత్రజ్యోతి నారాయణ దంత సురక్ష వైద్య శిబిరాలను మంత్రి స్వయంగా పరిశీలించారు.

**మంత్రి నారాయణ మాట్లాడుతూ** పేద ప్రజలు వైద్యం కోసం ఆస్పత్రుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నేరుగా వారి ముంగిటకే మెరుగైన చికిత్స అందించాలనే సంకల్పంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గత రెండు నెలల్లోనే 40 ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించి 6,100 మందికి కంటి పరీక్షలు, 2,600 మందికి దంత పరీక్షలు నిర్వహించగా, ఇప్పటికే 3,600 మందికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశామని తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి 25,000 మందికి, వచ్చే ఏడాది నాటికి జిల్లా వ్యాప్తంగా మొత్తం50,000మందికిఉచితంగా ఆపరేషన్లు,చికిత్సలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

**వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ..** రూపాయి ఖర్చు లేకుండా శ్రామికులు, మహిళలకు వైద్యం అందించడమే ఈ శిబిరాల ఉద్దేశమని తెలిపారు. జిల్లా చరిత్రలో స్వాతంత్ర్యానంతరం ఇంతటి భారీ స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందించడం ఇదే తొలిసారి అన్నారు.నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మంత్రి నారాయణ సేవలను గతంలో అమితాబ్ బచ్చన్ చేపట్టిన సేవా కార్యక్రమాలతో పోల్చారు. త్వరలో మరిన్ని సేవా కేంద్రాల ఏర్పాటు ద్వారా పేదలకు నాణ్యమైన ఆరోగ్యాన్ని అందిస్తామని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సుధా,రఫీ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి ఎం.ప్రశాంత్. డివిజన్ ప్రెసిడెంట్ కె.ప్రేమ్ ప్రశాంత్ ..స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరులో మే 7 నుండి రాష్ట్ర స్థాయి బీచ్ కబడీ పోటీలు

**సంగం మే 5 ప్రభాతవార్త** సంగం మండలం దువ్వూరు గ్రామంలో 7 వ తేది నుండి జరిగే రాష్ట్ర స్థాయి బీచ్ కబడీ చాంఫియన్ షిప్ పోటీలకు నెల్లూరు జిల్లా నుండి మహిళలు, పురుషుల జట్లు ఎంపిక ప్రక్రియ పూర్తి అయిందని జిల్లా కబాడీ అసోసియేషన్ సెక్రటరీ సతీష్ తెలిపారు. ఈ ఎంపికలో ముందుగా 16 మంది పురుషులు,10 మంది మహిళా క్రీడాకారులను ఎంపిక చేయగా వారిలో ప్రతిభ కనబరిచిన 6 మంది పురుషులు,6 మంది మహిళలను తుది జట్లలోకి ఎంపిక చేశామని చెప్పారు.ఎంపికైన క్రీడాకారులను స్థానిక టిడిపి నాయకులతో కలిసి కిట్లను అందజేశారు. మే 7 నుండి 10 వరకు దువ్వూరు గ్రామంలో రాష్ట్రస్థాయి బీచ్ కబడీ పోటీలు నిర్వహించనున్నామన్నారు. విశేషంగా 26 జిల్లాల నుండి మహిళలు,పురుషుల జట్లు పాల్గోనడం ఇదే మొదటి సారి కావడం విశేషం. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు క్రీడాకారులకు బోజనం వసతి సౌకర్యాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నెల్లూరు జిల్లా జట్టులో భారత్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సునీల్ నవీన్ వంత్రి ప్రముఖ క్రీడాకారులు ఉండడం జిల్లా గర్వకారణంగా నిలుస్తుందని తెలిపారు. ఈ పోటీలో నెల్లూరు జట్టు ఫైనల్స్‌కు చేరుకుటుందని సతీష్ ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా క్రీడాభిమానులు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారెళ్ళ శ్రీనివాసులు, దయాకర్‌గౌడ్, తదితరులు పాల్గోన్నారు



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మే 5, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 0క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 57.101 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 0, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టా 1700 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.574 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# గ్రామాలలో స్థానిక సమస్యల సత్వర పరిష్కారం పల్లె వీక్షణం ముఖ్య ఉద్దేశం

- విద్యుత్ సమస్యలు, పాత చెరువు ఆక్రమణ విషయమై అవసరమైన చర్యలు తీసుకుంటాం
- ఎలిమెంటరీ స్కూల్లో జులై 12 నుంచి ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉపాధ్యాయుల నియామకానికి చర్యలు
- జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల

**ఉదయగిరి, మే 5, ప్రభాతవార్త** పల్లె వీక్షణం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల ఉదయగిరి మండలం అప్పసముద్రం పల్లె వీక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు, పవువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు, అంగన్‌వాడీ కేంద్రం, ప్రతి సేవా కేంద్రం, మెడికల్ క్యాంపులను మినీ గోకులాన్ని పరిశీలించారు. గ్రామంలోని వీధులలో కలియతిరుగుతూ గ్రామస్తులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరికొండ చినమాల కొండయ్య దివ్యాంగునకు ట్రై సైకిల్ మంజూరుకై సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా నారాయణమ్మ కోరిన విధంగా పొలం అందించేం దుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి ఆయన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అప్పసముద్రం సచివాలయం వద్ద గ్రామ సభను ఏర్పాటు చేసిన గ్రామ సమస్యలను తెలుసుకోవడంతో పాటు ఫిర్యాదుదా రుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ హిమాన్ష శుక్లా మాట్లాడుతూ పల్లె వీక్షణం ముఖ్య ఉద్దేశం గ్రామంలోని సమస్యలను జిల్లా అధికారులతో కలిసి పరిశీలించి సాధ్యమైనంత మేరా అప్పటికప్పుడే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవడం అని తెలిపారు. గ్రామస్తులు తెలిపిన పలు అంశాలపై స్పందిస్తూ ఆక్రమణకు గురైన పాత చెరువును క్షుణ్ణంగా పరిశీలించి నరైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదే విధంగా విద్యుత్ లైన్లు, లైన్మెన్‌ల సమస్యలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అప సముద్రంలోని ప్రైమరీ పాఠశాలలో 1 నుంచి ఐదు వరకు విద్యాబోధన నేర్పించే విధంగా అధ్యాపకులను నియమించే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారికి సూచనలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నేషనల్ హైవే నుంచి పలు గ్రామాలకు వెళ్ళవలసిన సర్వీస్ రోడ్లు, గ్రావెల్ రోడ్ల విషయమై అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో చదువుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురు విద్యార్థులు వసంత కుమార్ రెడ్డి, నాగ వర్షిత తదితరులకు కలెక్టర్ చేత ప్రశంసా పత్రం అందజేయడంతో పాటు మెమోంటోల్లను కూడా అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పావని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వంశీకృష్ణ, కేశవర్ధన్‌రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీధర్‌రెడ్డి, డీపీవో వసుమతి, వ్యవసాయశాఖ జాయింట్ డైరక్టర్ సత్యవాణి, ఐటీడీఏ పీవో శ్రీనివాసరావు, అనిమల్ హస్బండ్రీ అధికారి రమేషన నాయక్, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఏపీడీ నాగరాజు కుమారి, డ్రామా పీడీ శ్రీనివాస ప్రసాద్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్పీ రాఘవేంద్ర, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు, మండల అధికారి సురేష్ కుమార్, మండల అధికారి మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సాగును పరిశీలించారు.

# ఉదయగిరిలో జల వనరుల శాఖ సమీక్షా సమావేశం

## ఎమ్మెల్యే కాకర్ల, కలెక్టర్ హిమాన్ష శుక్ల అధ్యక్షతన కీలక చర్చలు

**ఉదయగిరి, మే 5, ప్రభాతవార్త** ఉదయగిరి మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా పరిపాలన యంత్రాంగం ఆధ్వర్యంలో కీలకమైన జలవనరుల శాఖ సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్ల అధ్యక్షత వహించగా, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని ప్రాంత అభివృద్ధికి సంబం ధించిన అనేక ముఖ్య అంశాలపై సమగ్రంగా చర్చించారు.

**ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ** ఉదయగిరి గత నాలుగు దశాబ్దాలుగా ఇక్కడి రైతులు ప్రధానంగా పసుపు పంటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, అయితే నరైన రవాణా సదుపాయాలు లేకపోవడం వలన వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. గత ప్రభుత్వాలు ఈ కీలక సమస్యను పరిష్కరించడం లో విఫలమయ్యాయని పేర్కొంటూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బండగానిపల్లి ఘాట్ రోడ్ నిర్మాణానికి కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలోనే ఈ రహదారి నిర్మాణ పనులు ప్రారంభించి, రైతులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

- అదేవిధంగా, ఉదయగిరి నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయాధారిత ప్రాంతమని గుర్తుచేస్తూ, సాగునీటి సమస్యల పరిష్కారం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. ప్రస్తుతంలో కొనసాగుతున్న ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసి, రైతులకు నిరంతర సాగునీటి సరఫరా అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా సోమశిల ఉత్తర కాలువను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు.
- జలవనరుల శాఖ పరిధిలోని ఫేజ్1, ఫేజ్2 పనులు, అలాగే వెల్లిగొండ ప్రాజెక్ట్ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఎమ్మెల్యే సమగ్ర సమీక్ష నిర్వహించారు. గండిపాలెం ప్రాజెక్టులో పనిచేస్తున్న లస్కర్ల జీతభత్యాల సమస్యను కూడా ప్రస్తావించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
- ఇతర శాఖలకు సంబంధించిన అంశాల పైన విస్తృత చర్చ జరిగింది. పి.డి దోమా,మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, ఆర్డబ్ల్యూఎస్ శాఖ, హార్టికల్చర్ విభాగం తదితర శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. ప్రతి శాఖ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
- ఇటీవల బండగానిపల్లి గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ ప్రాంతంలో అవసరమైన మోలిక వసతులు రహదారులు, విద్యుత్, త్రాగునీరు సమగ్రంగా కల్పించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. విద్యుత్ శాఖ ద్వారా సాయిపేట, నందిపాడు ప్రాంతాలలో సబ్ స్టేషన్ల మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, దీని వల్ల స్థానికంగా విద్యుత్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఇది రైతులకు, సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు.
- సమావేశం ముగింపు సందర్భంగా కొందరు స్థానిక నాయకులు ఎండాకాలంలో త్రాగునీటి కొరతపై తమ సమస్యలను వెల్లడించారు. దీనిపై స్పందించిన అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని హామీ ఇచ్చారు.

# కామితార్ద ప్రధాయని కామాక్షితాయి

## మే 7 నుండి 17 వరకు బ్రహ్మోత్సవాలు

**బుచ్చి మే 9 ప్రభాతవార్త** అమ్మలగన్న అమ్మ.! ముగ్గురమ్మలకు మూలపుటమ్మ.!! కామితార్ద ప్రధాయని కామాక్షితాయి.!!! ఈ తల్లిని దర్శించుకున్నా. ఈ తల్లి చరిత్ర విన్నా సకలశుభాలు కలుగుతాయన్నది భక్తుల అపారనమ్మకం. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారి ఆలయ చరిత్ర ఇలా వుంది. పావన పినాకిని నదీతీరాన ఎత్తైన ప్రదేశంలో ప్రకృతి సోయగాలనడుమ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షి తాయి సన్నిధి ఉంది.త్రేతాయుగమున కశ్యపు బ్రహ్మ యజ్ఞం చేసిన యజ్ఞవాటికే నేటి జొన్న వాడగా వెలుగొందుతొంది.వాంచితార్ద ప్రదాయని కామాక్షితాయిని జగద్గురువు ఆదిశంకరాచార్యులు పూజించారని పురణాలు చెబుతున్నాయి. బ్రహ్మర్షిఅయిన కశ్యపు బ్రహ్మ ఒకనాడు కర్మభూమియగు భూలోకమునకు వచ్చి వేదాద్రిని (నరసింహకొండ), పినాకిని నది (పెన్నానది) దర్శించి ఆప్రదేశంలో యజ్ఞం చేసిన మంచిదని తలచి వేదాద్రికి పెన్నమ్మకు ఉత్తరమున ఉన్న భూమిని యజ్ఞవాటికగా చేసుకొని.యజ్ఞం చేయగా చేసే సమయంలో వెలువడిని తేజస్సు దశదిశలా వ్యాపించింది.ఆ తేజస్సు చూసి అన్ని లోకములు స్తోత్రం చేయసాగాయి.ఆస్తోత్రములతో పాటు ఆ తేజస్సు నుండి పరమేశ్వరుడు మల్లికార్జునుడు అనే పేరుతో ఆవిర్భవించెందే. జొన్నవాడ యందు ఆవిదంగా శ్రీమల్లికార్జునస్వామి అవతరించిగా సూతుడు చెప్పిగావిని శౌనకాది మహామునులు శ్రీమల్లికార్జునస్వామిని పార్వతీదేవి (కామాక్షితాయి) ఏవిధంగా ఆయన వద్దకు చేరిందో తెలుపమని కోరారు. కైలాసమందు శివుని జాడతెలియక పార్వతీదేవి అన్వేషణ ప్రారంభించింది.చివరకు జొన్నవాడ చేరింది.ఉద్యానవనములో వేంచేసి యున్న పార్వతిదేవిని గుర్తించిన శ్రీమల్లికార్జున స్వామి వారు పార్వతీదేవిని చేరుకొని దేవి ఈ యజ్ఞవాటిక వదలి వెళ్ళుటకు నాకు మనస్సు రాకున్నది కావునా నీవుకూడా ఇక్కడే కామాక్షి అనే పేరుతో కొలువైఉండి భక్తులను రక్షించమని కోరారు.. పరమేశ్వరుని కోరికి మీరకు పార్వతీదేవి అనాటి నుండి కామాక్షితాయిగా భక్తుల కొర్కెలు తీరుస్తు అమ్మలగన్న అమ్మగా కీర్తింప బడుతుందని సూతుడు శౌనకాది మహామునులకు వివరించారు. ఈ వివరాలన్ని స్కందపురణం ఉత్తరాఖండమందు కామాక్షి విలాస ఘట్టమందు వివరించారు. కామిక్షితాయి భక్తులకు స్వప్న దర్శనమున కొర్కెలు తీరస్తు భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతొంది ఆలయం పక్కన కశ్యపతీర్థం వుంది. ఇందులో స్నానమాచరించిన అనారోగ్యవం తులు ఆరోగ్యవంతులు అవుతారని, సకలపాపపరి హారం జరుగుతుందని పురణాలు చెబుతున్నాయి. ఏటా బ్రహ్మోత్సవల సమయంలో కళ్యాణ ఘట్టంలో ఎదురుకోల కార్యక్రమం అద్భుతంగా ఉంటుంది. తల్లిదండ్రికి ఇలాంటి కుమారుడు ఉంటే బాగుండు, ఇలాంటి కుమార్తె ఉంటే బాగుండు, ఇలాంగి అల్లుడు వుంటే బాగుండు,కామాక్షితాయి లాంటి కోడలు ఉంటే బాగుండు అన్న ఆలోచన తప్పక మదిలో కలుగుతుంది. ఆలయంలో భక్తులకోసం నిత్యాఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు.ఏటా స్వామి వారి బ్రహ్మోత్సవాలు మే నెలలో రోహిణి కార్తిలో నిర్వహిస్తారు. ఈబ్రహో త్సవాలలో ధ్వజారోహణం అత్యంత కీలకమైనది.ఆరోజు కొడిముద్ద తిన్న దంపతులకు తప్పక సంతానం కలుగుతుందని,వివాహం కాని వారికి వివాహం అవుతుందని,అనారోగ్యవంతులు ఆరోగ్యవంతులు అవుతారన్నది భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో మరొ ప్రత్యేకత కూడా ఉంది అమ్మవారి ఎదురుగా ఒక ధ్వజస్తంభం, స్వామి వారి ఎదురుగా మరొక ధ్వజస్తంభం ఉంటుంది.అనేక మంది భక్తులు అమ్మవారి ఎదురుగా ఉన్న ధ్వజస్తంభం వద్ద కొడిముద్ద తిని తరువాత పండంటి ఆడపిల్లల్ని ఎత్తుకొని బ్రహ్మోత్సవాలకు వస్తుంటారు.అలాగే స్వామి వారి ధ్వజస్తంభం వద్ద కొడిముద్ద తిన్నవారు మరసటి సంవత్సరానికి మగబిడ్డను ఎత్తుకొని వస్తారని అనేక మంది భక్తుల అపారనమ్మకం.విషయం తెలియని వారు రెండుసార్లు ఒక ధ్వజస్తంభం వద్ద కొడిముద్దలు తిని ఇద్దరు మగపిల్లల్ని, లేదా ఇద్దరు ఆడపిల్లల్ని సంతానంగా పొంది విషయం తెలుసుకొని అవాక్కవుతుంటారు.ఈ కొడిముద్దకోసం రాష్ట్ర నలుమూల నుండి పెద్ద ఎత్తున భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు.బ్రహ్మోత్సవాలు మే 7 ఆంకురారోహణంతో ప్రారంభం కానున్నాయి 8 ధ్వజారోహణం, 9 శేషవాహనం, 10 పురుషామృగ హనోత్సవం, 11 సింహావాహనం, 12 హంసవాహనం, 13 రావణాసేవ, 14 వెండినందిసేవ, 15 రథోత్సవం,సాయింత్రం గజసింహావాహనం, 16 కళ్యాణోత్సవం, రాత్రికి తెప్పోత్సవం, 17 ధ్వజఅవరోహణం, ఏకాంతసేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ చైర్మన్ తిరుమూరు అశోకరెడ్డి తెలిపారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి, ట్రస్టు బోర్డు మెంబర్లు నక్కల శివకృష్ణ, తిరువాయి పాటి నందకుమార్, పెన్నత్తూరు సుమలత, జొన్నలగడ్డ వరలక్ష్మీ. పాలూరు చాముండేశ్వరీ, కీలుకుప్ప శ్రీనివాసులు, సూరాయపాళెం ప్రత్యూషా, ముంగ సుధాకర్, రామయాణం సుధారాణి, కొల్లపూడి శారద, వివిఎస్ జి.గంగాప్రసాద్ ఎక్స్ అఫీషియా సభ్యులు పర్యవేక్షించనున్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, మే5 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్స వాల్లో భాగంగా మంగళవారం ప్రాత:కాల మునే పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ, ఊంజల్ సేవ కార్యక్రమాలను సాంప్ర దాయబద్దంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తగా పచ్చిపాల వెంకటరమణారెడ్డి కుమారుడు పచ్చిపాల కృష్ణకిషోర్ రెడ్డి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ప్రసాదాలకు ఉభయకర్తగా జక్కంరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ఘణంగా ధ్వజారోహణ

**కోవూరు, మే5 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతా చార్యుల ఆధ్వర్యంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని సాంప్రదాయబ్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పడవల రామయ్య జ్ఞాపకార్థం కుమార్తె వెంకట పావని, అల్లుడు శ్రీనివాసులు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక నిర్మాణ కర్త కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ ఛైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి దంపతులు, మాజీ ఛైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు దంపతులు భక్తులు ఉన్నారు.

## బుచ్చి టౌన్‌లో బిజెపి విజయోత్సవ సంబరాలు

**బుచ్చి మే 5 ప్రభాతవార్త :** 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్,అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో విజ యం సాధించి తమిళనాడు,కేరళ రాష్ట్రంలో సీట్లు శాతం ,ఓట్లు శాతం పెంచుకొని విజయ దుందుబి మోగించిన సంద ర్భంగా బుచ్చిరెడ్డిపాళెం బిజెపి అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం అర్బన్‌లోని పెద్ద బస్టాండ్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయెత్స వాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు భారత్ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి,సంక్షేమ పథకాలను చూసి అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో మరొసారి అధికారం చేపట్టి ,పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సుమారు 15 సంవత్స రాల నుండి ఉన్నటువంటి దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడారని అన్నారు. బిజెపి నాయకులు ఆశయం ఏదైతే ఉందో పశ్చిమ బెంగాల్లో భారతీయ జనతాపార్టీ ధర్మపాలన రావాలని ఆ యొక్క ఆశయాన్ని భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నెరవేర్చడం జరిగిందని అన్నారు. ఈవిజయం కోసం అహర్నిశలు కష్టపడ్డ బిజెపి పార్టీనాయకులకు,కార్యకర్తలకు ,నాయకులకు బిజెపి అర్బన్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి మోహన్‌బాబు, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు జడపల్లి రమణమ్మ, ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు గోళ్ళ నరసింహులు, ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి మహిమలూరు ప్రవీణ్‌కుమార్, అర్బన ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర, అర్బన్ ఉపాధ్యక్షులు యారాశి రామారావు, బిజెవైఎం అర్బన్ అధ్యక్షులు తానా మణికంఠ ప్రధాన కార్యదర్శులు చెంగల్పట్టు ప్రశాంత్, ఉకోటి శశికుమార్, అర్బన్ కార్యదర్శులు బొందిల శాలనిరాణి, కాసా వెంకట్, నాగార్జున, కార్యకర్తలు,నాయకులు పాల్గోన్నారు.

## పాలిసెట్‌లో లుంబిని విద్యార్థికి స్టేట్ ర్యాంకు

**చేజర్ల, మే5, ప్రభాతవార్త :** పాలిసెట్ ఫలితాలకు సంబంధించి మంగళవారం విడుదలైన ఫలితాల్లో చేజర్లకు చెందిన లుంబిని విద్యాలయం విద్యార్థి యు.హేమతేజ ప్రతిభ కనపరిచి(1639) స్టేట్ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థి సాధించిన విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. హేమతేజ పట్టుదలతో చదువుతూ, గురువుల మార్గదర్శకత్వంలో ఈ స్థాయి ఫలితాన్ని సాధించాడని ఉపాధ్యాయులు తెలిపారు. క్రమశిక్షణ, కష్టపడి చదవడం, లక్ష్యసాధనపై దృష్టి పెట్టడం వల్లే ఈ విజయాన్ని అందుకున్నాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థిని అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇతర విద్యార్థులకు హేమతేజ ఆదర్శంగా నిలవాలని సూచించారు. విద్యార్థి విజయంతో ఉపాధ్యాయులు గర్వంగా భావిస్తూ, అతని కృషి, పట్టుదలనే విజయానికి మూలమని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ విజయవంతో లుంబిని విద్యాలయం పేరు మరోసారి ప్రతిష్ఠాత్మకంగా నిలిచింది.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉదయగిరి బీసీ కాలనీకు ప్రశంసల వెల్లువ

**ఉదయగిరి, మే 5, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం పరిధిలోని అప్పసముద్రం గ్రామంలో జరిగిన కలెక్టర్ హిమాన్షు శుక్లా పల్లె వీక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖకు సంబంధించి ఉదయగిరి మండలం నందు 100 శాతం ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాలు సాధించినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉదయగిరి బీసీకాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ నూర్జహాన్‌కి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు సమక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీరావు, సర్వ శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య పాఠశాల పరీక్ష ఫలితాల పట్ల, పాఠశాల గ్రేడ్ అయి ఒక సంవత్సరం కాలంలోనే పూర్తి అంకితభావంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ నూర్జహాన్ పర్యవేక్షణలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అందరూ కట్టుబడి మంచి ఫలితాలు సాధించామని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు షేక్ జరీనా, ఆ పాఠశాల తరుపు నుండి ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు జిల్లా అధికారులకు వివరంచగా, పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీరావు, అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య అందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఇది పట్టుదలతో ఇదే కృషితో మంచి నాణ్యమైన విద్యను అందిస్తూ పాఠశాలల అభివృద్ధి చేయాలని సూచించారు. ఇంతటి చక్కటి అవకాశాన్ని కల్పించినందుకు ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులురావుకి పాఠశాల సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా విద్యా సంవత్సరంలో పాఠశాలకు కావాల్సి న అకాడమీ గైడెన్స్ ఇచ్చిన మండల విద్యాశాఖ అధికారులు తోట శ్రీనివాసులు, టి.వెంకటేశ్వర్లుకి పాఠశాల సిబ్బంది, ఒక సారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వైభవంగా సంకటహార చతుర్థీ పూజలు

**కోవూరు, మే 5 ప్రభాతవార్త ప్రభాతవార్త :** కోవూరులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వెలసి ఉన్న విఘ్నేశ్వరునికి మంగళవారం సంకటహర చతుర్థీ పర్వదినం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వ ర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేప ట్టారు. ఈ కార్యమ్రంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్కారం పొందిన శాంతికుమార్‌కు ఎమ్మెల్యే అభినందనలు

**కావలి, మే 5 ప్రభాతవార్త :** మేడే కార్మిక దినోత్స వం సందర్భంగా మంగళగిరిలో జరిగిన వేడుకల్లో సత్కారం పొందిన పట్టణ టీఎన్‌టీయూసి అధ్యక్షుడు నూతలపాటి శాంతికుమార్ మంగళవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని టిడిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశరు. ఈ సందర్భంగా శాంతికుమార్‌ని ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సత్కరించి అభినం దిం చారు. ఈసందర్భంగా శాంతికుమార్ అనంద వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్మికుల హక్కులు వారి అభివృద్ధి కోసం పనిచేసే నాయకులు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు టిఎన్‌టియూసి సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం ఉద్యోగి మృతి

**చిల్లకూరు, మే 5, ప్రభాతవార్త :** మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న తూపిలి సుబ్బారెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. సుబ్బారెడ్డి కురుగుండ గ్రామంలో నివాసం ఉంటూ, సుమారుగా 20 సంవత్స రాలు తూర్పు కనుపూరు గ్రామాల్లోని శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం వాచ్‌మేన్ గా పనిచేసేవారు. ఎంతో సౌమ్యుడుగా పేరు తెచ్చుకున్న సుబ్బారెడ్డి మృతి పట్ల సాటి ఉద్యోగులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఆమంచర్ల సచివాలయంలో జనగణన పక్రియ పరిశీలన

**నెల్లూరు అగ్రికల్చర్, మే5, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండలం అమంచర్ల సచివాలయం పరిధిలో మంగళవారం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి టి.లక్ష్మీ నరసింహులు జనగణన పక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన జన గణన చేస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జన గణనతో పాటు గృహ గణనను కూడా పరిశీలించారు. సన్సెస్ పూర్తయిన మూడు ఇళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ తహసీల్దార్ టీ-వీఎం కృష్ణ ప్రసాద్, ఏఎస్ఓ ఎం.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మొలక పోలేరమ్మకు బంగారు హారం బహుకరణ

**ముత్తుకూరు, మే 5, ప్రభాతవార్త :** కృష్ణాపట్నం గ్రామ దేవత, ఇలవేల్పు మొలక పోలేరమ్మ జాతర సందర్భంగా ఆ గ్రామానికి చెందిన పసుపులేటి గోవిందయ్య, లక్ష్మమ్మ కుమారుడు గిరీష్, సోని దంపతులు మంగళవారం పూజారికి స్థానిక గ్రామస్తులు రాగాల శివకృష్ణ, కృష్ణాపట్నం దేవస్థానాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, పగడాల సతీష్ వారి సమక్షంలో అమ్మవారిని బంగారు హారం బహుకరించారు. ఆలయ చైర్మన్ మామిడాల శ్రీనివాసులు దాతలకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు.

## వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు జిల్లా వైద్య అధికారి ఖాదర్ వలీ

**తోటపల్లి గూడూరు, మే 5, ప్రభాతవార్త :** మండలంలోని వరిగొండ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు జిల్లా వైద్య అధికారి ఎస్.కె ఖాదర్ వలీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా దినోత్స వం సందర్భంగా కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆశా కార్యకర్తలను ఉద్దేశించి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అర్హులైన దంపతులకు గర్భ నిరోధక పద్ధతుల నమోదు, ఇనుము మాత్రలు, విటమిన్ మాత్రల పంపిణీ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని చెప్పారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ ఎన్. రాధిక, డాక్టర్ అశోక్, పర్యవేక్షకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేశవరంలో గ్రామ సభ

**కోట,మే 5 ప్రభాతవార్త :** కోట మండలం కేశవరంలో మంగళవారం ఒన్‌మంత్.ఒన్‌విలేజ్, ఒక సందర్శన అనే కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు.ఈ సభకు తహసీల్దార్.కెజయజయరావు అధ్య క్షతన జరిగింది.తహసీ ల్దార్ జయజయ రావు మాట్లాడుతూ గ్రామంలో ఏమైన రెవిన్యూ సమస్యలు ఉంటే సభ దృష్టికి తీసుకొస్తే విచారించి న్యాయం చేస్తామని చెప్పారు. గ్రామస్తులు పలు సమస్యలను సభలో లో ప్రస్తావి ంచారు. సశ్మానం స్థలం ఆక్రమణకు గురైందని, చెప్పారు. నోషనల్ ఖాతాలను రెగులేర్ చేయమని కోరారు. సాదాబైనా భూముల రికార్డులను మ్యుటిషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌డెంట్ శివకుమార్, చిట్టేడు సొసైటీ చైర్మెన్, చాపలశ్రీనివాసులు, కోటీ, తదితరులు పాల్గోన్నారు.

## క్రీడాకారులకు అభినందనలు ప్రిన్సిపల్ డాక్టర్.ఎం.శ్రీనివాసులు

**కోట,మే 5 ప్రభాతవార్త :** కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో వార్షికోత్స క్రీడోత్సవం 2026 ఘనంగా నిర్వహించారు.ఈ క్రీడోత్స వంలో క్రికెట్ ,బాల్‌బ్యాడ్మింటన్, వాల్‌బాల్, హ్యాండ్బాల్, బాస్కెట్‌బాల్ ,కబాడ్డి,చెస్,టేబుల్ టెనిస్ వంటి క్రీడలు నిర్వహించారు.అదే క్రమంలో ఉద్యోగుల కొరకు క్రికెట బాల్‌బ్యాడ్మింటన్, వాలీబాల్, పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో బాలురు బాలికలు, అధ్యాపకులు ఏంతో ఉత్స హంగా పాల్గొన్నారు.నెల రోజుల పాటు ఈక్రీడ పోటీలను నిర్వహి ంచారు. ప్యాకల్టీ టోర్మమెంట్ ఉత్కంఠ భరితంగా కొనసాగింది. క్రికెట్‌లో ఫైనల్‌లో సివిల్ ఇంజినీరింగ్ జట్టు విజయం సొంతం చేసుకుంది.మంళవారం ఆయా క్రీడల్లో విజేతలగా నిలిచినవారిని ప్రిన్సి పల్ డాక్టర్, ఎం. శ్రీనివాసులు అభినందించారు. విజేతలను షీల్డ్ బహాకరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మానసిక దృఢత్వాన్ని పెంపోందిస్తాయన్నారు.క్రమశిక్షణ,సమయపాలన జట్టు భావన నాయకత్వ లక్షణాలు వంటి విలువలు క్రీడలు ద్వారా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల ఒత్తిడి తగ్గి, ఉల్లాసంగా ఉండగలని చెప్పారు. పోటీ భావనతో మంచి సహకారం పరస్పర గౌరవం వంటి మంచి గుణాలు కూడా క్రీడల ద్వారా లభిస్తాయన్నారు. తమ కరస్పాండేట్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి క్రీడలను ఎల్లప్పుడు ప్రోత్స హిస్తారని పేర్కొన్నారు. నెల రోజుల పాటు వార్షిక క్రీడలను సమర్దవంతంగా నిర్వహించిన పిజికల్ డైరెక్టర్ మల్లిఖార్జున్‌రెడ్డి కూడా ఈ సందర్భంగా ప్రిన్సి పల్ శ్రీనివాసులు అభినందించారు.

## కూటమి నేతల సంబరాలు

**బిట్రగుంట మే 5 ప్రభాతవార్త :** ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాలలో బిజెపి అధికారం కైవసం చేసుకోవడం చెన్నైలో అత్యధిక స్థానాలు బిజెపికి రావడంతో మంగళవారం రాత్రి బోగోలు బజార్ సెంటర్ లో బీజేపీ, జనసేన, టీడీపీ నేతలు సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఎం నాగేశ్వరరావు, బిజెపి నేతలు నూకసాని శ్రీనివాసులు, గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలిగిరిలో ట్రాపిక్ క్లియరెన్స్

**కలిగిరి, మే 5, ప్రభాతవార్త;** కలిగిరి సిఐ సుబ్బారావు కలిగిరిలో ట్రాపిక్ పైనే అదిక శ్రద్ద చూపుతున్నారు. సిఐ కలిగిరిలో ఉంటే చాలు సాయంత్రం,ఉదయం ట్రాపిక్‌పై ఒక కన్నేస్తున్నారు. దీనితో వాహన దారులుకానీ, వర్తక వ్యాపారులు కానీ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మంగళవారం సిఐ కలిగిరి సెంటర్లో యస్ ఉమాశంకర్‌తో కలిసి ట్రాపిక్ క్లియర్ చేశారు.కలిగిరి బస్టాండు సెంటర్, కొండాపురం రోడ్లపై తిరుగుతూ రోడ్లపై వాహనాలను,అడ్డదాడ్డంగా ఉన్న తోపుడు బండ్లు,ఇతర అడ్డంకులను తొలగించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శిబ్బంది పాల్గొన్నారు.

## మంచినీటి చలివేంద్రం ప్రారంభం

**కావలి, మే 5 ప్రభాతవార్త :** ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్తానిక ట్రెజరీ కార్యాలయం సమీపంలో ట్రెజరీ అధికారి రాయపాటి జగజ్జీవన్ చల్లని మంచినీటతి చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు వేసవి దాహార్తి తీర్చుకోవడానికి ప్రజలకు ఇటు వంటి చలివేంద్రాలు ఉపయోగపడుతాయని తెలిపారు. వేసవిలో ప్రజలు మంచినీరు తరుచుగా తాగాలని కోరారు. పెన్షనర్స్ సంఘం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలిపారు. పెన్షనర్స్ సంఘం గౌరవ అధ్యక్షులు ఆకుల రమణయ్య, అధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి వసుంధర, కోశాధికారి నాగేశ్వరరావు, సహాధ్యక్షుడు కల్లయ్య, సంయుక్త కార్యదర్శి క్రిష్ణారావు, జగన్నాధం, బండ్ల రమణయ్య ట్రెజరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలిగిరిలో కిషోర్‌వికాసం

**కలిగిరి, మే05, ప్రభాతవార్త;** అంగన్‌వాడీ చిన్నారులు, కిషోర్ బాల బాలికల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద చూపుతుందని ఐసిడియస్ విజమూరు ప్రాజెక్టు అదికారి (సిడిపిఓ) సిహెచ్ పద్మజాకుమారి తెలిపారు.కిషోర్ వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపియన్ ప్రోగ్రాం కలిగిరిలో జరిగింది.ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ కిషోర్ వికాసం ప్రాజెక్టు పరిదితో మే1నుండిజూన్ 10 వరకు జరుగు తుందని తెలిపారు. వారంలోప్రతి మంగళ, శుక్రవారాలలో ఈకార్యక్రమాలు జరుగు తాయన్నా రు.సఖి గ్రూపు బాలికలకు ఉదయం మధ్యాహ్నా,బాలురను యువ గ్రూపులుగా చేసి మీటింగు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ రోజు జరిగినకార్యక్రమంలో పరిచయ కార్యక్రమము,జీవన నైపుణ్యా లలో బాగంగా స్వీయ అవగాహన గురించి వివరించడం జరిగిందన్నారు.ఒక వ్యక్తి యొక్క భలాలు, బలహీనతలు,ఇష్టాలు అయిష్టాలుకొన్ని కొన్ని విషయాలలో ఎక్కువ ఎమోషనల్ వీటిని ఎట్లా ఎదుర్కోవాలి వంటి అంశాలను తెలియజేశామన్నారు.భవిష్యత్‌లో ఎటువంటి ఆలోచనలు నిర్ణ యాలుజీవితాన్ని మంచివైపు తీసుకెళ్తాయో తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కలిగిరి మండల విద్యాశా ఖాధికారి గోళ్ల సురేష్,ఐసిడియస్ సూఫర్‌వైజర్‌మహాలక్ష్మి,ఎయన్‌యం లక్ష్మి,ఆశా వర్కర్ నాగమణి,అశ్విని,ఫరీదాబేగం,అంగన్‌వాడీ టీచర్లు పద్మకుమారి, రాజేశ్వరి,షకీల, శాంతకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కిశోరి వికాసం కార్యక్రమం

**ఇందుకూరుపేట, మే 5, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పల్లిపాడు సెక్టార్ ముదివర్తిపాలెం సచివాలయ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం కిశోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కిశోర బాలబాలికలు పెద్ద సంఖ్యలో హాజర య్యారు. ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ శిరీష మాట్లాడుతూ కిశోర ప్రాయంలో ఉన్న బాల బాలికలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. ముఖ్యంగా రక్తహీనత భారిన పడకుండా ఉండడానికి ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. పెరుగుతున్న వయసులో పాటించాల్సి న ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసు ఎస్.సాయిశ్రీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది సీహెచ్ సుగుణ, ఎం.రమణమ్మ, పి.శైలజ, సీహెచ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కిశోర బాల బాలికలకు ఉన్న సందేహాలను అధికారులు ఈ సందర్భంగా నివృత్తి చేశారు.

## జిల్లా పరిపాలనలో పెండింగ్ దరఖాస్తులు పరిశీలించండి

**ఉదయగిరి, మే 5, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక డ్రైవ్ ద్వారా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు బీజేపీ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ముదుమాల రమేష్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మీ సేవ సేవల ద్వారా సమర్పించిన అనేక దరఖాస్తులు నిర్ణీత సమయపరిమితిలో పరిష్కరించబడకపోవడం వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మీ సేవ వ్యవస్థలో టైమ్ లిమిట్ ఉన్నప్పటికి గ్రీవెన్స్‌తో పాటు ఇతర దరఖాస్తుల స్వీకరణలో స్పష్టమైన సమయపరిమితి లేకపోవడం గమనార్హమని పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రజలు నెలలు, సంవత్స రాల పాటు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, అదే విధంగా జియో ట్యాగింగ్ వ్యవస్థ సరైన రీతిలో అమలు కాకపోవడం వల్ల క్షేత్ర స్థాయిలో పనుల పరిశీలన, పర్యవేక్షణలో లోపాలు కనిపించడం గమనించవచ్చు అన్నారు. గ్రీవెన్స్ ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తుకు కూడా జియో ట్యాగింగ్ తప్పనిసరిగా అముల చేయాలని తద్వారా వాటి స్థితి స్పష్టంగా ట్రాక్ చేయవచ్చని ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ఖచ్చితమైన సమయం నిర్ధారించి ఆ గడువులోగా పరిష్కారం చేయాలని గడువు దాటినట్లయితే సంబంధిత అధికారులపై బాధ్యత నిర్ధారించి, జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యవేక్షణ వేయాల్సి న అవసరం ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ నాయకత్వం సమర్ధవంతంగా ఉన్నప్పటికి, కొన్ని శాఖలలోని ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లోనే ఉండిపోతున్నాయని దీని వల్ల ప్రజలలో ప్రభుత్వంపై నమ్మకం తగ్గే ప్రమాదం ఉందని, మీ సేవతో పాటు ఇతర దరఖాస్తులకు ఖచ్చితమైన టైమిలైన్ అమలు చేయాలని ప్రతి సోమవారం గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులకు నిర్ణీత గడువు విధించి సమయానికి పరిష్కారం చేయాలని గ్రీవెన్స్‌తో పాటు ఇతర దరఖాస్తులకు కూడా జియో ట్యాగింగ్ వ్యవస్థను తప్పనిసరిగా అమలు చేయాలని పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని నిర్లక్ష్యంగా వ్యవహారించే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతి దరఖాస్తుకు స్టేటస్ ట్రాకింగ్ వ్యవస్థను పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించడం ద్వారా మంచి పరిపాలనకు నాంది పలకాలని కోరుకుంటున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బాలికలకు ఆరోగ్యం,భద్రత విద్యపై అవగాహన అవసరం

**ఆత్మకూరు,మే5,ప్రభాతవార్త:** కిశోరబాలికలకు ఆరోగ్యం, భద్రత, విద్య, వ్యక్తిత్వ వికాసంపై సమగ్ర అవగాహన అవసరమని ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత పేర్కొన్నారు. ఈ ఆత్మకూరు పట్టణంలోని ఎమ్మార్సీ సచివాలయం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో , సూపర్‌వైజర్ జి.కస్తూరి పర్యవేక్షణలో కిశోరబాల, బాలికలకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా కిశోరబాలికలతో మొదటగా నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సునీలత మాట్లాడుతూ "బేటి బచావో - బేటి పడావో " కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి బాలిక చదవుతో ముదుకు వెళ్ళాలని, స్వయం ప్రతిభను చాటుకోవాలన్నారు. గుడ్‌టచ్-బ్యాడ్ టచ్‌ల గురించి వామె వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే భయపడకుండా తల్లిదండ్రులకు తెలియాజేయాలన్నారు. బాల్యవివాహాల దుష్ప్రభావాలగురించి తెలియజేశారు. అలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగితే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కిశోరి వికాసం కార్యక్రమం ద్వారా బాలికల ఆరోగ్యం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, స్వీయ రక్షణ , జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడమే 'కిశోర వికాసం' కార్యక్రమ ముఖ్య లక్ష్యమన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా బాలికల సాధికారత కోసం నిర్వహిం చబడుతు న్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.రమణమ్మ, జి.సుప్రజ, డి.పద్మావతి ,టి.దొరసానమ్మ,ఎస్.కె.హమీద్, జి.చెంచులక్ష్మి, అధికసంఖ్యలో కిశోరబాలికలు పాల్గొన్నారు.

## కావలి తుఫాన్‌నగర్‌లో కార్డెన్‌సెర్చ్

**కావలి, మే 5 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని తుపాన్‌నగర్‌లో డిఎస్‌పి వాకా వెంకట రమణ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు కార్డెన్‌సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు తనిఖీలు చేసి సరైన రికార్డులు లేని 25 ద్విచక్రవాహనాలు, 3 ఆటోలు, ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. అనంతరం డిఎస్‌పి రమణకుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు సంఘ విద్రోహక శక్తులను ఏరిపారేసుందుకు దొంగతనాలు, గంజాయి తదితర మాదకద్రవ్యాల నిల్వల కొరకు కార్డెన్‌సెర్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్‌లో రోజుకొక స్టేషన్ పరిదిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ, ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు గిరిబాబు, ఫిరోజ్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహానాడు సభ స్థలాన్ని పరిశీలించిన కావలి ఎమ్మెల్యే

**కావలి, మే 5 ప్రభాతవార్త :** రాచర్లపాడు ఇస్కోకి సాన్ సెజ్ నందు ఈనెల 27, 28,29న జరగనున్న మహానాడు కార్యామ్రకానికి సన్నాహాలు వేగంగా కొనసాగుతూన్నయి. ఈ నేపధ్యంలో నేడు నిర్వహించనున్న భూమిపూజకు ముందుగా సభా ప్రాంగణాన్ని మంత్రులు,ఎమ్మెల్యేలు,జిల్లా ముఖ్య నేతలతో కలిసి మంగళవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పరిశీలిం చారు. ఎమ్మెల్యే మాట్లాడూ మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా నాయకులు, కార్యరర్తలు, అభిమానులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగా వేదిక, పార్కింగ్, తాగునీరు, భద్రత రవాణా వంటి అన్ని ఏర్పాట్లును సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. నిర్వహించనున్న భూమిపూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు, పార్టీ నాయకులను ఆదేశించారు. సభ విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వేదగిరిలో వైభవంగా తీర్ధవాది, ధ్వజారోహణ

**నెల్లూరు అగ్రికల్చర్, మే 5, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై కొలువుదీరి ఉన్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసిం హ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలు ముగి ంపు దశకు చేరుకున్నాయి. ఉత్స వాలలో భాగ ంగా మంగళవారం ఉదయం ఏడు కోనేరుల వద్ద తీర్ధవాది కార్యక్రమాన్ని వేద పండితులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోళ్ల సుజాత, కీ.శే వెంకటరత్నం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహారించారు. ఆలయ చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ శంకర్‌రెడ్డి, ఈవో వేమూరి గోపి సారధ్యంలో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అదే విధంగా సాయంత్రం 7గంటలకు ఉత్స వాలు ముగింపు దశకు చేరుకున్న సందర్భంగా ధ్వజారోహణను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, అప్పలాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పసముద్రం పల్లె వీక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి

**ఉదయగిరి, మే5, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని అప్పసముద్రం పంచాయతీ నందు నెల్లూరు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన పల్లె వీక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావు సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి. వెంకట సుబ్బయ్య ఆత్మకూరు డివిజన్ ఉప విద్యా శాఖ అధికారి జానకిరామ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారులు ఉదయాన్నే అప్పసముద్రం గ్రామం చేరుకుని మనబడి జ్ఞానబాట ర్యాలీని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పసముద్రం పాటవాల నుండి గ్రామం శివారు వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులు, 5 ప్లస్ నిండిన విద్యార్థుల గృహాలకు వెళ్లి వారి వారి తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. అదే విధంగా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మెమోంటో, సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల విద్యాశాఖఅధికారులు టి.వెంకటేశ్వర్లు, టి.శ్రీనివాసులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ సంస్థచే ఫల సరుకులు పంపిణీ

**గూడూరు, మే 5, ప్రభాతవార్త :** స్థానిక త్యాగరాజావీధిలోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆద్వర్యంలో ఇన్నర్ వీల్ ఆంధ్ర మహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకునిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా రోహిణమ్మ విచ్చే శారు. విజయ భాస్కర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి విద్యా అందజేశారు. అలాగే ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షు రాలు బి. మాధురి సభ్యులు జానా సుధీర్, పల్లం వెంకటేశ్వర్లు, శ్రీనివాస ఆచారి పాల్గొన్నారు.

## బాలికల వ్యక్తిత్వ వికాసానికి కిశోరివికాసం: ఎంపీపీ

**వింజమూరు, మే 5, ప్రభాతవార్త :** కౌమర దశలోని బాలికలలో ఆత్మ విశ్వాసం స్వీయ రక్షణ సరైన నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిశోరి వికాసం బాలికలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఎంపీపీ వనిపెంట హైమావతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో సీహెచ్ పద్మజా కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోరి వికాసం ప్రత్యేక వేసవి శిబిరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. బాలికలకు స్వీయ అవగాహన భావోద్వేగాల నిర్వహణ వ్యక్తిగత పరిమితులు లేదు అని చెప్పే హక్కు మంచి చెడు సంబంధాల మధ్య తేడా వివరించారు. అనంతరం సీడీపీవో సీహెచ్ పద్మజాకుమారి మాట్లాడుతూ బాలికలు స్వీయ విలువ నిర్ణయం తీసుకునే పద్ధతి లింగ గౌరవం అనుమతి అంశాలను తెలియపరిచారు. అసౌకర్యం కలిగితే బాలికకు అది ప్రమాద సంకేతం భద్రత కంటే ఇష్టం ముఖ్యం కాదన్నారు. డిజిటల్ భద్రత ఒత్తిడిని ఎదుర్కొనే నైపుణ్యాలు తప్పు జరిగితే చిన్నతనంగా భావించకుండా నమ్మకమైన వారితో మాట్లాడటం సహాయం కోరడంతో ఎలాంటి సిగ్గుపడవద్దని సూచించారు. సహాయం అడగడం బలహీనత కాదని అది ధైర్యం అన్నారు. బాలికల నిర్ణయాలు వారి భవిష్యత్తు అని స్వతంత్ర ఆలోచనలను చేయడం ముఖ్యమన్నారు. బాలికలు స్వీయ పరిశుభ్రతను పాటించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. విద్య యొక్క ప్రాముఖ్యత సంపూర్ణ ఆరోగ్యం, పోషకాహారం జీవన నైపుణ్యాలు వివరించారు. అలాగే వారంలో రెండు రోజుల్లో జరిగే శిక్షణ కార్యక్రమానికి తల్లిదండ్రులు సహకరించి తమ పిల్లలను పంపవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీడీపీవో శర్మిష్టా, ఉపాధ్యాయుడు శ్రీనివాసులురెడ్డి, సచివాలయ మహిళా పోలీసు ప్రవీణ, సూపర్‌వైజర్లు షకీలా సుజాత, నాగేశ్వరి, విజయలక్ష్మీ, సుహాసిని, అంగన్‌వాడీ కార్యకర్తలు శారద, సంపద లక్ష్మీ, మౌనిక, శిరీష బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు కార్ల్ మార్క్స్

**– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్. ప్రభాకర్**

**గూడూరు, మే 5, ప్రభాతవార్త :** మహనీయుడు కార్ల్ మార్క్స్ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో కార్ల్ మార్క్స్ 208వ జయంతి సందర్భంగా గూడూరు సీపీఐ నియోజకవర్గ సమితి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సనందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ చరిత్ర గతిని నిర్ణయించేవి ఆర్థిక పరిస్థితులే కానీ రాజకీయ మత, సాంస్కృతిక పరిస్థితులు కావు అని చెప్పిన గొప్ప తత్వవేత్త అని పేర్కొన్నారు. కమ్యూనిజం, మార్క్సిజం, సామ్యవాదం, భౌతిక వాదం అన్నిటికీ మూలం కార్ల్ మార్క్స్ అని పేర్కొన్నారు. ఆయనకు రాజకీయం, సామాజిక శాస్త్రం, కార్మిక సంబంధాలు, చరిత్ర వర్గ పోరాటాలు ఇలా ప్రతి దాని పట్ల అభిరుచి కల్గి ఉన్నారన్నారు. ఆయన రాసిన పెట్టుబడి లోకానికి ఓ దిక్సూచి అని పేర్కొన్నారు. కార్ల్ మార్క్స్, ఎంగెల్స్ కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక వ్రాసారు. ఈ ప్రణాళిక ద్వారా ప్రపంచం అంతా కమ్యూనిజం అభివృద్ధి చెందిందన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ ప్రణాళిక సామ్రాజ్య వాదానికి, పెట్టుబడి దారి విధానానికి గొడ్డలి పెట్టు లాగ, కార్మిక వర్గానికి మార్క్స్ వ్రాసిన ప్రణాళిక అన్ని విధాలుగా దిక్సూచి లాగా మారిందన్నారు. నేటి యువత మార్క్స్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ అధ్యక్షులు జి. శశి కుమార్, నియోజకవర్గ సహాయక కార్యదర్శి జమాలుల్లా, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, అన్వేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రిజ్వాన్, హర్షద్, దీవెన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్ మనుపై పీడీ యాక్ట్ నమోదు

**– జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల**

**నెల్లూరు క్రైమ్, మే 5, ప్రభాతవార్త:** జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, వరుస నేరాలకు పాల్పడుతున్న నిందితులపై నెల్లూరు పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా, నవాబుపేటకు చెందిన రౌడీషీటర్ పడినకర్ మనోహర్ అలియాస్ మను (20) పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్‌గా ఉన్న మనోహర్, ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూనే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు. ఇతనిపై గతంలో పలు తీవ్రమైన కేసులు నమోదయ్యాయి. మొత్తం 9 కేసుల్లో నిందితుడిగా ఉండగా, అందులో హత్య కేసు కూడా ఉండడం గమనార్హం. తన సహచరులతో కలిసి సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, దాడులు, బెదిరింపులకు పాల్పడటాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఉత్తర్వుల మేరకు, నిందితుడిపై పీడీ యాక్ట్ ఉత్తర్వులను అమలు చేసి నవాబుపేట పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో గంజాయి విక్రయాలు, దౌర్జన్యాలు, బెదిరింపు వసూళ్లకు పాల్పడే వారిని ఉపేక్షించే ప్రసక్తి లేదుని, ప్రజల భద్రతకు భంగం కలిగించే ఎంతటి వారైనా పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, నేరస్థుల సమాచారాన్ని పోలీసులకు అందించి జిల్లాను నేరరహితంగా మార్చడంలో సహకరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## ట్రిపుల్ ఐటీకి దరఖాస్తు చేసుకోండి

**కోట, మే 5 ప్రభాతవార్త :** పల్లెల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు సాంకేతిక విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జియుకెటి)లో ప్రవేశాలకు ప్రకటన విడుదలైంది. 10వ తరగతి ఫలితాలు వెల్లడికాగానే ఆరేళ్ల సమీకృత బిటెక్ కోర్సులో చేరేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం నాలుగు ట్రిపుల్ ఐటీలలో ఒక్కొక్క చోట 1100 చొప్పున 4,400 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో చేరేందుకు ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. జూన్ 12న జాబితా ప్రకటిస్తారు. జూలై 1 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. ఆసక్తి గల విద్యార్థులు ఆర్‌జియుకెటి వెబ్‌సైట్ లేదా ఏపీ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలి. ప్రతి ఏటా జిల్లా నుంచి సగటున 250 మంది ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధిస్తున్నారు.

## చదువుతో వినోదం.. గ్రంథాలయంలో వేసవి శిబిరం

**విడవలూరు,మే5 ప్రభాతవార్త:** విడవలూరు శాఖ గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ శిబిరంలో విద్యార్థినీ, విద్యార్థులతో పాటు పలువురు పెద్దలు కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనం ప్రాముఖ్యత, గ్రంథాలయ విశిష్టతపై అవగాహన కల్పించారు. అలాగే కథలు చెప్పడం, వినోదాత్మక ఆటలు నిర్వహించడం ద్వారా పిల్లల్లో ఆసక్తిని పెంపొందించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ నిరూప మాట్లాడుతూ, వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థుల మేధో వికాసానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సకాలంలో గ్రంథాలయానికి పంపించి, వారి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి

**కొడవలూరు, మే 5 ప్రభాతవార్త:** మండలంలోని బసవాయపాలెం గ్రామ సచివాలయంలో "వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా తొలి దశ గ్రామ సభను మంగళవారం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి హాజరై ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు పలు సమస్యలపై మొత్తం 10 అర్జీలు అందజేశారు. అందులో రెండు రేషన్ కార్డులకు సంబంధించినవి, ఒకటి పెన్షన్ సమస్యపై, రెండు భూమి సర్వే నిర్వహణకు సంబంధించి కాగా, పాస్బుక్ మంజూరు మరియు భూమి తప్పిదాల సవరణలపై ఐదు అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. నాలుగు వారాల పాటు జరిగే గ్రామ సభల ముగింపు నాటికి అందిన అర్జీలను పరిశీలించి పరిష్కారం చూపిస్తామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మహేశ్వరరావు, వీఆర్వో సురేష్, గ్రామ సర్వేయర్ శిల్ప, గ్రామ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక సాహిత్య కార్యక్రమం

**నెల్లూరు క్రైమ్, మే 5, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలో చేతన సంగీత సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ప్రత్యేక సాహిత్య కార్యక్రమం బుధవారం సాయంత్రం వర్ధమాన సమాజం టౌన్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కందనూరి మధు, ప్రముఖ సాహిత్యవేత్త ఆచార్య విస్తాలి శంకర రావు ప్రధాన అతిథిగా హాజరుకానున్నారు. అలాగే కార్యక్రమంలో భాగంగా జీవన వేదం, ఆత్రేయ సినీ సాహిత్యం వంటి అంశాలపై విశేష చర్చలు, ప్రసంగాలు జరుగనున్నాయి. ప్రఖ్యాత కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు వై.శేష గిరీశం కోరారు.

## కామాక్షి నగర్ అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ వికాసంపై అవగాహన కార్యక్రమం

**తోటపల్లి గూడూరు, మే 5, ప్రభాతవార్త:** మండలంలోని ఐసిడిఎస్ పేడూరు సెక్టార్ పరిధిలోని కామాక్షి నగర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం సమ్మర్ క్యాలెండర్ కార్యక్రమంలో భాగంగా కిషోర్ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితాంబ జీవన నైపుణ్యాలు, స్వీయ అవగాహనపై వివరంగా మాట్లాడారు. ముఖ్యంగా ఏది మంచిదో, ఏది చెడో తెలుసుకోవడం ఎంతో అవసరమని, వాటి మధ్య ఉన్న తేడాలను ఉదాహరణలతో సహ వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలకు సరైన విషయ పరిజ్ఞానం కలిగించాల్సి న అవసరం ఉందని సూచించారు. అలాగే హెల్ప్‌లైన్ల ప్రాధాన్యత, అవసరాల గురించి కూడా విపులంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు డి. సక్కుబాయమ్మ, విమలమ్మతో పాటు కిషోర బాలలు, వారి తల్లులు పాల్గొన్నారు. సమ్మర్ క్యాలెండర్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## గుండెపోటుతో ఫార్మాసిస్ట్ పెంచలయ్య మృతి

**ఆత్మకూరు,మే5,ప్రభాతవార్త:** ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఫార్మాసిస్ట్ పనిచేస్తున్న పెంచలయ్య (35) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. గ్యాస్ సమస్య ఉందని చికిత్స చేయించుకునేందుకు తాను పనిచేస్తున్న హాస్పిటల్‌కు వచ్చి చికిత్స పొందుతూ అక్కడే కుప్పకూలాడు. గుండె నొప్పిగా ఉందని ఇసిజి తీసుకోమని ఇతరులు చెప్పినా గ్రామస్ సమస్య మాత్రమే అంటూ దానికి సంబంధించిన మందులు వేసుకునేందుకు ఉపక్రమిస్తున్న సమయంలో గుండె నొప్పితో మృతిచెందాడు. తమకళ్ళముందే తమ సహచర ఉద్యోగి చనిపోవడంతో హాస్పిటల్ సిబ్బంది తీవ్ర ఆవేదన చెందారు. పెంచలయ్య మంగళవారం విధులకు రావాల్సి ఉండగా హాస్పిటల్‌కు చికిత్సకై వచ్చి చనిపోవడంతో హాస్పిటల్ వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది , సన్నిహిత వర్గాల్లో విషాధచాయలు అలుముకున్నాయి.

## ఎరువుల యాజమాన్య పద్ధతులు తప్పక పాటించాలి

**కోవూరు, మే5 ప్రభాతవార్త :** ప్రస్తుతం వ్యవసాయం సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిరణ్ తెలిపారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మంగలవారం యూరియా వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ఇష్టానుసారంగా యూరియాను వాడడం వలన పురుగులు, తెగుళ్ల సమస్య అధికమవుతుందన్నారు. ఈ కారణంగా సాగు ఖర్చు పెట్టుబడి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతు ఎకరాకు మూడు బస్తాలు మాత్రమే వాడుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులు జీవన ఎరువులు అయిన అజోస్పైరిల్లమ్, పాస్పరస్ సాల్యుబరైజేషన్ బాక్టీరియా పొటాష్‌వాడినందు వలన భూమిలోని లభ్యత లేని ఎన్‌పీకే పోషకాలను మొక్కకు అందజేస్తాయన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత మాట్లాడుతూ రసాయనిక ఎరువులు అధిక వినియోగం కారణంగా భూమిలో ఉన్న సూక్ష్మజీవులు నశించి నేల నాణ్యత దెబ్బతింటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సుబ్బరాజు, డాక్టర్ పి. కుమార్ రాజా, మండల వ్యవసాయాధికారిణి రజని, ఏఈవో శిరీష,గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రభ, రైతులు ఉన్నారు.

## పాలీసెట్ కోచింగ్ విద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం

**కావలి, మే 5 ప్రభాతవార్త :** రుద్రకోట, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులచే పాలీసెట్ ఉచిత శిక్షణ పొందిన విద్యార్థులు పాలీసెట్ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారు. ముసునూరు ఇందిరమ్మ కాలనీకి చెందిన చిలకలపూడి నరేష్ కుమారుడు సిహెచ్ జశ్వంత్ ఉచిత పాలీసెట్ శిక్షణ పొంది 120మార్కులకు గానూ 117 మార్కులతో రాష్ట్రస్తాయిలో 194వ ర్యాంకు, జిల్లా స్తాయిలో టాపర్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా జశ్వత్ మాట్లాడుతూ పాలీసెట్ ఉచిత శిక్షణ తనకు ఎంతగానో ఉపయోగపడిందని తక్కువ సమయంలో అధ్యాపకులు బోధించిన ఎన్నో మెలుకువలను తాను నేర్చుకొని ఈ పరీక్షల్లో ప్రతిభ చాటినట్లు తెలిపారు. ఎలక్ట్రికల్ ఇంజనీర్ కావడం తన లక్ష్యమని పేర్కొన్నాడు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ మాట్లాడుతూ పాలీసెట్ ఉచిత శిక్షణకు 79మంది రిజిస్టర్‌కాగా మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. పాలీసెట్‌లో ర్యాంకులు సాధజంచిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, తమ కళాశాల అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. ఈ శిక్షణలో వసతి కల్పించిన విశ్వోదయ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం, యాజమాన్యంకు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థికి రూ.10వేలు అందజేసిన సంఘజ్యోతి

**కావలి, మే 5 ప్రభాతవార్త :** కావలి అంబేద్కర్ నగర్‌లోని బుద్ద విహార్ విద్యార్థిని పదవ తరగతిలో 570మార్కులు సాధి ంచిన ఎం.హేమశ్రీకి బుద్ద విహార్ బాద్యులు సంఘజ్యోతి పుల్లయ్యబోది రూ.10వేలు నగదును అందజేయడం జరిగింది. బుద్దవిహార్‌లో పదవ తరగతిలో 6మంది విద్యార్థులు ఉండగా అందరూ అత్యధిక మార్కులతో 100శాతం ఉత్తీర్ణతను సాధించడం జరిగింది. వీరిని బుద్దవిహార్ బాద్యతలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుద్దవిహార్ బాధ్యతలు పూజలు జయప్రకాష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, బుద్దవిహారం సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఈఓలచే ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం

**ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది**

సెటిల్‌మెంట్ డాక్యుమెంట్ 1585/2026 కు సంబంధించి గూడూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన 30 అంకణాలకు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ 4043/2013. తేది 30-04-2026 న చిల్లకూరు మండలం వరగలి క్రాస్ రోడ్డు సమీపంలో బైక్ లో పెట్టుకుని వస్తుండగా పోయినది. పై డాక్యుమెంట్‌కు సంబంధించి ఆచూకీ తెలిసినవారు 9182427061 ఫోన్ నంబర్‌లో సంప్రదించగలరు.

ఇట్లు... రాచగిరి శ్రీలక్ష్మి

**బిట్రగుంట మే 5 ప్రభాతవార్త :** బోగోలు మండల విద్యా శాఖ కార్యాలయంలో మంగళవారం ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో మండలం మొత్తం మీద 589 మార్కులు సాధించిన విశ్వనాథరావుపేట గ్రామానికి చెందిన అంతోనీ జయరాజ్ ఆర్తిక రాణి ని ఎంఈఓ లు ఎం జయమ్మ, నరసింగరావు (కందుకూరు ఇంచార్జి ఉపవిద్యాశాఖధికారి ) ఘనంగా సత్కరించి సన్మానించారు. అందుకు కృషి చేసిన విశ్వనాథరావుపేట ఎస్ ఆర్ కే స్కూల్ కరస్పాండెంట్ హరిబాబును కూడా వారు అభినందిచారు.

## విద్యుత్ స్తంభానికి పొంచి ఉన్న ప్రమాదం

**బిట్రగుంట మే 5 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని పేట శ్రీధర్ ఇంటి వద్ద మలుపులో విద్యుత్ స్తంభానికి ప్రమాదం పొంచి ఉంది. విద్యుత్ స్తంభం అడుగుభాగం మొత్తం దెబ్బ తినడంతో కొద్దిపాటి గాలి వచ్చిన నేలకొరిగే ప్రమాదం ఉంది. దీనివల్ల పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ విషయంపై విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ఈ పెను ప్రమాదం నుండి తప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## స్వీయ అవగాహనతో ఆరోగ్యకరమైన జీవితం ఐసిడిఎస్ సూపర్‌వైజర్

**జలదంకి, మే5, ప్రభాతవార్త:** కౌమార దశలో బాలికలు పలు అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఆరోగ్య కరమైన జీవనానికి పాటుపడాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి సుహాసిని పేర్కొ న్నారు .స్థానిక సచివాల యంలో మంగళవారం కిషోర వికాశం కార్యక్రమం నిర్వహించారు . జలదంకి పంచాయతి పరిదిలోని అంగన్ వాడీల ఆద్వర్యంలో చేపట్టిన ఈ వికాశంలో సూపర్‌వైజర్ బాలికలకు విలువైన సూచనలు సలహాలు ఇచ్చారు. శరీర ఆరోగ్యం,ఋతుక్రమ ఆరోగ్యం,విద్యయొక్క ఆవశ్యకత,బాల్య వివాహాలను నిరోదించడం ,ఎనీమియ నివారణ వంటి వాటిని విశదీకరించింది.అంతేకాకుండ ఆటపాటలు,కదలు,ద్వార వారిలో విజ్ఞానాన్ని పెంపొందించే ప్రయత్నం చేసింది.ముఖ్యంగ చదువుల పట్ల ఆశక్తిని పెంచుకొంటే జీవితాలు సుందరంగ తీర్చిదిద్దుకోవచ్చని వివరించింది.ఈనెల 1నుంచి 9వ తేది వరకు మంగళ, శుక్రవా రాల్లో ఈ వేసవి శిక్షణ వుంటుందని కావున ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని వివరి ంచింది .ఈకార్యక్రమంలో ఎంఎల్‌ఎస్‌కె అజిత,డిఎ జి శివకుమారి,ఎఎన్ఎం కృష్ణవేణి, ఆశాలు, అంగన్‌వాడి కార్యకర్తలు విజయ,సౌజన్య,పద్మ,సరిత,సుగుణ,కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, మే5 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇతర సమస్యల శాశ్వత పరిష్కారం కోసం మే నెలలో లేగుంటపాడు గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, దీనిని ఆ గ్రామస్తులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో మంగ ళవారం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యలు ఏమైనా ఉంటే వాటిని అర్జీ రూపంలో అందజేస్తే పరిశీలించి తగు పరిష్కారం చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ గ్రామంలో నాలుగు పర్యాయాలు గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. బుధవారం నిర్వహించే గ్రామసభలో రైతులు పాల్గొని సమస్యలుంటే అర్జీ రూపంలో అందజేయాలన్నారు.

## వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్ గ్రామసభలో 6 అర్జీలు

**కొడవలూరు, మే 5 ప్రభాతవార్త:** మండలంలోని అలగానిపాడు గ్రామ పంచాయతీలో మంగళవారం "వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దార్ కె. చంద్రశేఖర్ హాజరై ప్రజల సమస్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుండి మొత్తం 6 అర్జీలు అందాయి. వాటిలో రోడ్డుకు హద్దులు సంబంధించి ఒకటి, జాయింట్ ఎల్పీఎం కోసం రెండు, పాస్బుక్కు సంబంధించిన ఒకటి, సర్వే కొరకు రెండు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అబ్దుల్ సలీమ్, మండల సర్వేయర్ శ్రీలత,వీఆర్వో లక్ష్మ మరియు రై తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథ పఠనం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం

**కోవూరు, మే5 ప్రభాతవార్త :** కోవూరులో ఉన్న పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పాల్గొన్న చిన్నారులకు ఉపాధ్యాయుడు పి. రంగారెడ్డి, గణితం, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథ పఠనంను ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. దీని వలన వారి మెదడు మరింత పదును పడుతుందన్నారు. గ్రంథాలయంలో ఉన్న మహనీయుల చరిత్ర పుస్తకాలను క్రమం తప్పకుండా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి, తదితరులు ఉన్నారు.

## టీవీకే విజయంతో చీరలు పంపిణీ చేసిన సువెన్ రాజ్

**కోవూరు, మే5 ప్రభాతవార్త :** తమిళనాడులో టీవీకే పార్టీ ఘన విసయం సాధించడంతో కోవూరుకు చెందిన టీవీకే పార్టీ అధినేత విజయ్ అభిమాని సువెన్ రాజ్ చీరలతో పాటు పేదలకు భోజనం కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సువెన్ రాజ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో తాను కూడా టీవీకే అధినేత విజయ్‌తో పాల్గొన్నానని, ఆయన విజయం సాధించడంతో ఈ చిరు కానుకను పేదలకు అందించడం జరిగిందన్నారు.

## వైభవంగా తీర్థవాది.. చక్రస్నానం

**కోవూరు, మే 16 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళవారం స్థానిక వీరాంజనేయ స్వామి దేవస్థానంలో తీర్ధవాది, చక్రస్నానం కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు అర్చకులు నాగరాజాచార్యుల , రుత్వికులు రాఘవాచార్యుల ఆధ్వర్యంలో ఈ చక్రస్నానం కార్యక్రమం కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కె. శ్రీనివాసరావు, వెంకట పావని, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగణనకు ప్రజలు సహకరించాలి

**కోవూరు, మే5 ప్రభాతవార్త :** ప్రస్తుతం జరు గుతున్న జనగణన కార్యక్రమానికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి టి. లక్ష్మీనరసింహులు అన్నా రు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామం లో జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. **ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ** ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం రూపొందించిన 33 ప్రశ్న లను పూర్తిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామస్తులు కూడా జనగణనకు వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించి తమ దగ్గర ఉన్న వాస్తవ సమాచారాన్ని వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఏఎస్‌వో రామ్మోహన్, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఎన్యుమరేటర్లు ఉన్నారు.

## పాలిటెక్నిక్ ఎంట్రన్స్‌లో స్టేట్ ర్యాంక్ సాధించిన అపర్ణ

**కోవూరు, మే5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్‌లో కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామానికి చెందిన పల్లా వెంకటసాయి అపర్ణ స్టేట్ ర్యాంక్ సాధించింది. 120 మార్కులకు గానూ 112 మార్కులు సాధించి తన సత్తా చాటారు. ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 594 మార్కులు సాధించి జిల్లా స్థాయి ప్రభుత్వ పాఠశాలలో ద్వితీయ స్థానం, కోవూరు నియోజకవర్గస్థాయిలో ప్రథమ స్థానం సాధించి ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెంచేలా కృషి చేశారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని సాయి అపర్ణ నిరూపించడం గుమ్మలదిబ్బ గ్రామంలో ప్రజల్లో ఆనందో త్సాహాలు వెల్లివిరిశాయి. సాయి అపర్ణ మాట్లాడుతూ తన విజయానికి పూర్తి కారణం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాదేవి, ఉపాధ్యాయులు ఇచ్చిన కృషి అని ఈ సందర్భంగా పేర్కొనడం గమనార్హం

## శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో పున:ప్రతిష్ట కుంభాభిషేకం

**కావలి, మే 5 ప్రభాతవార్త :** కావలి కచ్చేరిమిట్టలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధార్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే ద్రువబింబ పున:ప్రతిష్ట కుంభాభిషేక కార్యక్ర మాలు 5నుంచి 9 వరకు వైభవంగా జరు గనున్నాయి .ఈ సందర్భంగా ఆలయ కమిటీసభ్యులు స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నివాసానికి మంగళవారం వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఆహ్వానించి స్వామివారి ఆశీసులు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే తప్పకుండా హాజరవుతానని తెలిపారు. దేవస్థాన అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని అధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. తిరువీధి వీరబ్రహ్మయ్య, నరహరి హరిబాబు, వార్డు ఇన్‌చార్జ్ చెన్నం శెట్టి పెంచలయ్య, హను మకుమార్,ఆలయ ప్రధాన అర్చకులు, బుర్రా శేషాచార్యులు, ఆవుల మంద శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైసీపీని జిల్లాను సర్వనాశనం చేసిన చరిత్ర కాకాణిదే

**నెల్లూరు రూరల్ మే 5 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో తొలిసారిగా తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహించనున్న నేపథ్యంలో రాజకీ య వాతావరణం హీట్ ఎక్కింది. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధి కార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జిల్లాను సర్వనాశనం చేసిన చరిత్ర కాకాణి గోవర్ధన్ రెడ్డిదే" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి.మహానాడు నిర్వహణకు అవకాశం కల్పించినపార్టీ అధినేత ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన గిరిధర్ రెడ్డి, ఈ నెల 27, 28, 29 తేదీలలో కోవూరు నియోజకవర్గంలోని ఇఫ్కో సెజ్లో మహానాడు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రెండు రోజులు పార్టీ ప్రతినిధుల సమావేశాలు, మూడవ రోజు లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వ హించనున్నట్లు వెల్లడించారు. మహానాడు నిర్వహణతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి భయం పట్టుకుందని ఆరోపించిన ఆయన, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ షర్మిల మధ్య జరిగిన వ్యా ఖ్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. సొంత కుటుంబం నుంచే వస్తున్న విమర్శలకు ముందుగా సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. నెల్లూరు జిల్లాలో గత పాలనపై తీవ్ర విమర్శలు చేసిన గిరిధర్ రెడ్డి, 2019 నుంచి 2024 వరకు వైసీపీ నాయకత్వం జిల్లాను పూర్తిగా వెనక్కి నెట్టిందని ఆరోపించారు. 2024ఎన్నికల్లో ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని, జిల్లాలో వైసీపీ పూర్తిగా తిరస్కరణకు గురైందని పేర్కొన్నారు. రాబోయే 2029 ఎన్నికల్లో కూడా ఇదే ఫలితం పునరావృతమవుతుందని, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అన్ని స్థానాలను కూటమి గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. మహానాడు వేదికగా పార్టీ బలం మరింత పెరిగి, రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు నాంది పడుతుందని గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు.

## మహమ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్ఓ డా. వి. సుజాత



**పొదలకూరు, మే 5, ప్రభాతవార్త** మండలం లోని మహమ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ వి.సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశాలకు సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆమె హాజరై పలు రికార్డు లు, పరిశీలిం చారు. అలాగే రాత్రి పూట వైద్య సేవలు సక్రమంగా అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆషా మీటింగ్‌కి హాజరై గ్రామాలలో వైద్య సేవలు అందించాలని వడదెబ్బ తగలకుండా ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, క్యాన్సర్ వ్యాక్సిన్ని పిల్లలకి అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వి. నరసింహారావు, వైద్య సిబ్బంది, ఆషాలు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులు నిబంధనలకు అణుగుణంగా ఉండేలా చర్యలు

**కలువాయి మే 5 ప్రభాతవార్త** స్కూల్ బస్సులు నిబందనలకు అణుగుణంగా ఉండాలే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు మోటార్ వెహికల్ రాములు పేర్కొ న్నారు.ఈ మేరకు మంగళవారం కలువాయిలోని ప్రవేటు పాఠశాలలైన విశ్వం హైస్కూల్, డాన్‌బోస్కు,శ్రీ వివేకానంద పాఠశాలలోని 20 బస్సులను పరిశీలించి డ్రైవర్లుకు యాజమాన్యానికి వాహనాలపట్ల సూచనలను జారి చేశారు.ట్రాన్స్ పోర్టు కమీషనర్ ఆదేశాల మేరకు అన్ని స్కూల్ బస్సులను ఏఐఎస్-63 నిబంధనలకు అణుగుణంగా ఉండేలా యాజమాన్యం వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఇతర అవసరమైన పత్రాలను సవరించుకోవాలని రాములు తెలిపారు. అదే విధంగా సంబందిత రికార్డులను పూర్తి స్దాయిలో సరి చేసి నిర్వహించాలని ఈనెల 15 నుండి ప్రతి స్కూల్ బస్సు పై ప్రత్యేక తనీఖిలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తనీఖిలను గమనించిన లోపాలను వెంటనే సరిచేయాలని తిరిగి వాహనాన్ని తనీఖి అధికారుల వద్ద చూపించి అనుతి పొందిన తరువాత మాత్రమే రోడ్డుపైన నడపాలని ఈ సూచనలు తప్పనిసరిగా పాటించాలని లేని ఎడల ఎమైనా నిర్లక్ష్యం గమనించిన సంబందిత యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఈ సందర్భంగా వారికి తెలిపారు.ఈకార్యక్రమంలో యాజమాన్యం డ్రైవర్లు,సిబ్బంది ఉన్నారు.

## ఉత్తమ విద్యార్ధికి గౌరవ పురస్కారం

**కలూయి మే 5 ప్రభాతవార్త** బివిఎన్ఆర్ జడ్పి హైస్కూల్ ప్లస్ పాఠశాల నందు పదో తరగతిలో 583 మార్కులు సాదించిన జి. జాహ్నవి ఉత్తమ విద్యార్దిని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తిరు పతి జిల్లావెంకటగిరి గౌర పురస్కారాన్ని అందజేశారు. ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌డి అబ్బాస్ అలీని ఈ సందర్భంగా శాసనసభ్యులు అభినందించారు.ఈకార్యక్రమంలో పాఠశాల కమీటి చైర్మన్ మహేష్, తదితరులున్నారు.

## నెల్లూరుకు మహానాడు మహోత్సవం

### :పార్టీ 44 ఏళ్ల చరిత్రలో తొలి సారి జిల్లాకు వేడుకలు

### :పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహిస్తాం :ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**కొడవలూరు, మే 5 ప్రభాతవార్త:** ప్రతిష్ఠాత్మక తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు ఈసారి నెల్లూరు జిల్లాలో నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని కోవూరుఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. పార్టీ 44 ఏళ్ల చరిత్రలో మొట్ట మొదటిసా రిగా మహానాడు నెల్లూరు జిల్లాకు రావడం జిల్లా నాయకులందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మహానాడు ఏర్పాట్లు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నామని చెప్పారు. ముఖ్యంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయ ణతో పాటు పార్టీ నాయకులు, సహకార సభ్యులు, సంస్థల చైర్మన్లు అందరూ సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. మహానాడును ప్రతి ఒక్కరి ఇంటి పండుగలా, మూడు రోజుల పాటు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. నేడు భూశంకుస్థాపన కార్యక్రమం జరగనుండగా, అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు వచ్చి ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## మరిచిపోలేని నేత మాజీ మంత్రి కలికి యానాదిరెడ్డి

**కావలి, మే 5 ప్రభాతవార్త :** కావలి ని యోజకవర్గ ప్రజలు మరిచిపోలేని నేత మాజీ మంత్రి కావలి కలికితురాయి స్వర్గీయ కలికియానాదిరెడ్డి అని నియో జకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు.యానా దిరెడ్డి 20వవర్ధంతి కార్య క్రమం ఆయన శిష్యులు కేతి రెడ్డి శివకు మార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో ఉన్న కలికి కాంస్య విగ్రహానికి, ఏర్పాటు చేసిన చిత్రపటానికి పార్టీలకు అతీతంగా అభి మానులు, అనచరులు, ప్రజలు పాల్గొ ని పూలమాలలు వేసి ఘ నంగా నివా ళులర్పించారు. ఏరియా వైద్యశాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమా ర్‌రెడ్డిమాట్లాడుతూ కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించిన వ్యక్తి కలికి యానాదిరెడ్డి అని కొనియాడారు. ఆయన సహకారంతో కాలువుల, సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు, ఇందిరమ్మ గృహాలు, మత్స్యకారులకు కాలనీల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన మృతి 20ఏళ్ళు అవుతు న్నా నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆయన ఆశయసాధన కోసం నావంతు ప్రయత్నాలు చేయడం జరిగిందన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిందచేందుకు తన వంతు కృషిచేస్తానని తెలిపారు. కలికి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు

### వరుస చోరీలతో రైతులు ఆందోళన

**కోట,మే 5 ప్రభాతవార్త** కోట మండలంలోని వెంకన్న పాళెం గ్రామ సమీపంలోని రైతుల పంట పొలాల్లో మోటార్ల వైర్లు,స్టాటర్లు వరుసు చోరీలు జరగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ వరుస దొంగతనాలు పోలీసులకు సవాల్‌గా మారుతున్నాయి. కోట మండలం వెంకన్నపాళెం గ్రామంలో సోమవారం రాత్రిగుర్తు తెలియని దుండగులు రైతుల పోల్లాలోని విద్యుత్తు మోటార్ వైర్లు మరియు సామాగ్రిని దోచుకెళ్లారు.ఈ దొంగతనాలపై మంగళశారం కోట పోలీస్ స్టేషన్‌లో బాధిత రైతులు పిర్యాదు చేశారు. బాధిత రైతులు వివరాలు మేరకు.. రైతులు పోలాల్లో మోటార్లు వేసేందుకు వేళ్లారు. మోటార్లు వైర్లు కత్తిరించి ఉండటాని గుర్తుంచారు.నాలుగు మోటార్లు వైర్లును కత్తిరించి దోచ్చుకెళ్లారు.వాటి విలువ సూమారు 30 వేల వరకు ఉంటుందని రైతులు తెలిపారు.ఎడగారు నాట్లుకు సిద్దమవుతున్న వేళ వైర్ల చోరీ గురికావడంతో రైతులకు పెనుబారంగా మారింది.మోటార్లు వైర్లును 100 అడుగల మేర వైర్లు దోచుకెళ్లార్లు. ఒక్కో మెటారుకు రూ 15 వేలు ఖర్చువుతుందని రైతులు లబోదిబోమంటన్నారు.గత 10 రోజుల కిందట మరి కొందరు రైతులు మోటార్ల వైర్లును కూడా ఇలాగే కత్తిరించి దోచ్చేకేల్లారు. ప్రతి ఏటా ఇలాంటి సంఘటనాలు జరుగుతునే ఉన్నాయి. పోలీసులు దొంగలను పట్టకున్న దాఖలాలు లేవని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కత్తిరించిన వైర్లును , లోకల్‌గానే పాత ఇనుప సమాన్లు దుకాణదారులే కొనుగోలు చేస్తు ఉంటారని పోలీసులు ఆదిశగా విచారణ కొనసాగిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**ఎస్ఐ వివరణ** కోట మండలం వెంకన్నపాళెం గ్రామంలో కొంత మంది రైతుల మోటార్లు వైర్లును దొంగలు అపహరించికేళ్లారని విషయం పై కోట ఎస్.ఐ.పవన్ కుమార్‌ను ప్రభాతవార్త వివరణ అడగగా మోటర్లు వైర్ల చోరీకి గురైనట్ల ఫిర్యాదు అందిందని చెప్పారు. ఆమేరకు సమగ్రంగా విచారిస్తున్నామని పేర్కొన్నారు.

## ఆస్తమాకు భయపడాల్సిన పనిలేదు

**నెల్లూరు, మే 5, ప్రభాతవార్త– వైద్యం** ఆస్తమా నియంత్రణకు మంచి మందులు ఉన్నాయని, ఆస్తమా వ్యాధికి భయపడాల్సి న పనిలేదని ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ సి. ప్రేమ్ దీప్ అన్నారు. మంగళవారం, స్థానిక సంజయ్ గాంధీనగర్ లోని శ్రీలక్ష్మీసాయి ప్రథమ చికిత్సలయం నందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియే షన్ (దిపిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా), బిలీవ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆస్తమా నివారణ దినోత్సవం సందర్భంగా ఆస్తమాపై అవగాహన సదస్సు మరియు ఉచిత వైద్య శిబిరం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ సి.ప్రేమ్ దీప్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఆస్తమా వ్యాధికి భయపడాల్సి న పనిలేదని, దీని నియంత్రణకు మంచి చికిత్సలు ఉన్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం మే నెల మొదటి మంగళవారం ప్రపంచ ఆస్తమా నివారణ దినోత్సవం జరుపుకుంటారని, ఆస్తమా (ఉబ్బసం) గురించి, ఆస్తమాతో బాధపడుతున్న వ్యక్తుల గురించి అవగాహన కల్పించడానికి గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ ఆస్తమా (బిఐవితి) ద్వారా నిర్వహించబడుతుందని. నేడు జీవనశైలి మరియు పర్యావరణ మార్పుల కారణంగా ఆస్తమా ప్రాబల్యం గణనీయంగా పెరుగుతుందన్నారు. ఆస్తమా అనేది ఒక దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధి, ఇది దీర్ఘకాలంగా మనిషికి ఊపిరి అందకుండా చేస్తుంది. ఇది పిల్లలలోను, పెద్దలలోనూ కూడా కనిపిస్తుందని, అయితే ఇద్దరిలోనూ కారణాలు వేరువేరుగా ఉంటాయని, ఈవ్యాధి ప్రధాన లక్షణం ఆయాసం అని అన్నారు. ఆస్తమా వలన శ్వాసనాళాలు సంకోచించి వాపు వస్తుందని, దీని వల్ల శ్లేష్మం ఎక్కువగా తయారై ఊపిరిని అడ్డుకుంటాయన్నారు. చల్లనిగాలి, వాతావరణంలో ఎలర్జీని కలిగించేపదార్థాలు, పొగాకు(స్మోకింగ్), మానసిక ఆందోళన, పెంపుడు జంతువుల ధూళి వంటివి కారణాలు చెప్పవచ్చు. ఈ విధమైన కారణాల వలన శ్వాస నాళాలు సంకోచం చెంది ఆయాసం, ఛాతీ పట్టినట్లుగా ఉండటం, దగ్గు, పిల్లి కూతలు వస్తాయి. ఈ శ్వాసకోశ నాళాలు వ్యాకోచం కలిగించడానికి బ్రాంకోడైలేటర్స్ మందులు మంచి ఉపశమనాన్ని కలిగిస్తాయని. అయితే తగ్గినట్లుగా తగ్గి మరలా తిరిగి వచ్చేయడం ఆస్తమా ప్రధాన లక్షణమన్నారు. దీని వలన ఆస్తమా రోగులు ఎక్కువ కాలం మందులు వాడటం వలన వారు మందులకు అలవాటు పడిపోయే ప్రమాదం ఉందని. కొంతమందికి ఈ వ్యాధి ప్రాణాంతకం కూడా కావచ్చును. పిల్లలలో జలుబు వంటి వైరస్ ఈవ్యాధికి ప్రధాన కారణమన్నారు.ఆస్తమా లక్షణాలను నియంత్రించడంలో ప్రాణాంత కమైన ఆస్తమా దాడు లను నివారించడంలో యాంటీ ఇనప్లమేటరీ ఇన్హేలర్ల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించుటకు ఈ ఏడాది "ఆస్తమా ఉన్న ప్రతి ఒక్కరికీ యాంటీఇనప్లమేటరీ ఇన్హేలర్ల అందుబాటు ఇప్పటికీ అత్యవసరమైన అవసరం" అనే థీమ్ ద్వారా ఆస్తమా సంరక్షణను మెరుగుపర్చడం మరియు సరైన చికిత్స గురించి అవ గాహన కల్పించడం, ఆస్తమా రోగులందరికీ అవసరమైన ఇన్హేలర్లు సులభంగా అతితక్కువ ఖర్చుతో అం దుబాటులో ఉంచడంపై దృష్టి కేంద్రీకరించబడింది. మనమంతా ఆస్తమా పై అవగాహన కల్పించి వారి ఆరోగ్య సంరక్షణలో పాలుపంచుకుందాం అని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరము నందు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆస్తమా నివారణ మందులను అందజేశారు. అనంతరం జిల్లా పీ.హెచ్.పీ నాయకులు డాక్టర్ ప్రేమ్ దీప్‌ను ఘనంగా సన్మానించారు. పీ.హెచ్.పీ జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్ బాషా, యోగా మాస్టర్ పెంచలయ్య, రూడ్స్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పి. హెచ్.పి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, కె. రామ రాఘవయ్య, బి. శంకర్రావు, ఎస్. రాము, ఏ. రమేష్, షేక్ జావీద్ పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కాకర్ల

**సీతారామపురం మే 5 ప్రభాతవార్త** మండలంలోని గంధంవారిపల్లి గ్రామంలో గాజుల పల్లి చంద్రారెడ్డి ,భారతీ దంపతుల కుమారుడు గోవర్దన్‌రెడ్డి ,మౌనిక వివాహ మహోత్సవ రిసెప్షెన్ కార్యక్రమం గ్రామంలో అంగరంగ వైభవంగా ఆ నందోత్సహాల నడుమ ఘనంగా నిర్వహించారు. కు టుంబసభ్యులు బందుమిత్రలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరైరు. ఉదయగిరి శాసనసభ్యులు కాకార్ల సురేష్ ముఖ్య అతిధిగా విచ్చేసి వదూవర్లను ఆశీర్వదించారు.ఈ సందర్బంగా వారు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపినాయకులు పాల్గోన్నారు.

## రాయలసీమ సాధన కోసం పోరాడుతాం కాకాణి

**నెల్లూరు రూరల్ మే 5 ప్రభాతవార్త** నెల్లూరు, గాంధీనగర్‌లోని ఆర్ఎస్ఎంకన్వెన్షన్ సెంటర్‌లో మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు డా"కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "రాయలసీమ ఎత్తిపోతల పథకం భవిష్యత్తు కార్యచరణ" ఫైరౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సాకే శైలజానాద్ , జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళీధర్ మాజీ శాసనస భ్యులు జంకె వెంకటరెడ్డి మేకపాటి విక్రమ్‌రెడ్డి బుర్రా మధుసూదన్ యాదవ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి కిలివేటి సంజీవయ్య నెల్లూరు రూరల్ ఇంఛార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి ,ఉదయగిరి నియోజకవర్గం ఇంఛార్జ్ మేకపాటి రాజ గోపాల్‌రెడ్డి వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి పుత్తా శివశంకర రెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి రైతు సంఘం నాయకులు, నియోజకవర్గ పార్టీ పరిశీలకు లకులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, రైతులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించిన వైఎస్ఆర్ సీపీ నాయకులు, రైతు సంఘాల నాయకులు కాకాణి ఆధ్వర్యంలో నిర్వహించిన "రాయలసీమ ఎత్తిపోతల పథకం భవిష్య త్తు కార్యచరణ" రౌండ్ టేబుల్ సమావేశంలో పెద్ద ఎత్తున పాల్గొన్న రైతులు,రైతు సంఘాల నాయకులు, కాకాని మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఆత్మ గౌరవాన్ని, ప్రయోజనాలను కాపాడిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై చంద్రబాబు ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తు న్నారూ నెల్లూరు రైతాంగ ప్రయోజనాలే వైయస్ రాజశేఖర్ రెడ్డి లక్ష్యంగా పనిచేశారూ సోమశిల జలాల కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఎంతో కీలకము రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఎలా సాధించుకోవాలనే అంశంపై మేధావులు, రైతులు నాయకులందరితో సమీక్షనిర్వహించి,వారి అమూ ల్యమైన సూచనలు, సలహాలు తీసుకోవడమే ఈకార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల కేవలం రాయలసీమ జిల్లాలే కాకుండా, నెల్లూరు జిల్లా రైతాంగానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది వ్యవ సాయానికి సాగు నీరే మూలాధారం సాగునీటి విషయంలో రాయల సీమకు జరుగుతున్న అన్యాయంపై గళం ఎత్తాల్సి న సమయం ఆసన్నమైంది రైతు బ్లాక్ మార్కెట్‌లో యూరియా కొనుక్కుం టున్నాడు , ఇతర వనరులను సమకూర్చుకుంటున్నాడు కానీ సాగునీరు మరియు గిట్టుబాటుధర అనేవి ప్రభుత్వం కల్పించాల్సి న కనీ స అవసరాలు. వీటిపైనే వ్యవసాయం మనుగడ సాగుతుంది శ్రీశైలం తర్వాత రాష్ట్రంలోనే అత్యంత భారీ నీటి నిల్వ సామర్థం ఉన్న జిల్లా నెల్లూరునెల్లూరు జిల్లాలోని ప్రధాన రిజర్వాయర్లు సోమశిల జలా శయం 78 టీఎంసీలు.కండలేరు జలాశయం: 68 టీఎంసీలు.మొత్తం సామర్థం: దాదాపు 146 టీఎంసీల నీటిని నిల్వ చేసే సామర్థం ఈ రెండు ప్రాజెక్టులకే ఉంది.శ్రీశైలం ప్రాజెక్టు ఉమ్మడి జలాశయంగా ఉండటం వల్ల ఎలాంటి ఇబ్బందులు వస్తున్నాయో మనందరికీ తెలుసు. అదే పరిస్థితి కండలేరుకు రాకూడదన్న ఉద్దేశంతో, రాపూరు మండలాన్ని మరియు కండలేరు రిజర్వాయర్ ప్రాంతాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించేలా జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు జిల్లా రైతాంగ ప్రయోజనాల కోసం, కండలేరుపై పూర్తి హక్కులు నెల్లూరు జిల్లాకే ఉండేలా చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానిదే తెలుగు గంగ ప్రాజెక్ట్ 197 6 ఒప్పందం ప్రకారం, 1977లో తీసుకున్న నిర్ణ యంతో చెన్నైకి తాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైంది. 1983లో ఎన్టీఆర్ గారు దీనికి తెలుగుగంగ అనినామకరణం చేశారు, దీని ద్వారానే కండలేరు జలాశయం ఏర్పడింది చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సోమశిల జలాశయంలో ఏ రోజూ కూడా 36 టీఎంసీలకు మించి నీటిని నిల్వచేసిన సందర్భాలు లేవుమాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి నెల్లూరు జిల్లా రైతాంగంపై ఉన్న మమకారంతో సోమశిల జలాశయ సామర్థ్యాన్ని అద్భుతంగా పెంచారు సోమశిల సామర్థం పెంపు చారిత్రాత్మక నిర్ణయం సోమశిల పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోవాలంటే కడప జిల్లాలోని ముంపు గ్రామాలను తరలించడం అత్యవసరమని గుర్తించిన రాజశేఖర్ రెడ్డి అది తన సొంత జిల్లా అయినప్పటికీ నెల్లూరు రైతుల ప్రయోజనాలకోసం కఠిన నిర్ణయం తీసుకున్నారు. రాజశేఖర రెడ్డిచొరవతో సోమశిల సామర్థం 78టీఎంసీలకు పెరిగింది.చరిత్రలో మొదటిసారిగా 72 టీఎంసీల నీటిని నిల్వ ఉంచి రికార్డు సృష్టించిన ఘనత ఆయనకే దక్కుతుంది ప్రస్తుతం రెండో పంటకునీళ్లు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి నాయకులు, ఆనీటిని నిల్వచేసే వ్యవ స్థను నిర్మించింది వైఎస్సార్ అని మర్చిపోకూడదు రాజశేఖర్ రెడ్డి పునాది వేసిన సంగం నెల్లూరు బ్యారేజీని పూర్తి చేసి, ప్రజలకు అంకితం చేసిన ఘ నత కేవలం జగన్ మోహన్‌రెడ్డి కే దక్కుతుంది ఇరిగేషన్ శాఖలో ఖిదొంగ బిల్లులుఖి సృష్టించి రూ. 40 లక్షలు,రూ. 60 లక్షల చొప్పున నిధులు కాజే శారు సోమశిల జలాశయానికి పూర్తిస్థాయిలో నీరు అందాలంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ఖి ప్రాజెక్టు అత్యంత ప్రధానమైనదిపొరుగు రాష్ట్రమైన తెలంగాణ ప్రతిరోజూ సుమారు 8 టీఎంసీల నీటిని లిఫ్ట్ ద్వారా తీసుకెళ్లిపోతోంది,ఈ నేపథ్యంలో మన వాటాను మనం కాపాడుకోవాల్సి న అవసరం ఉంది

దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఎన్నో విమర్శలు ఎదురైనా వెనకడుగు వేయకుండా, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 12 ,000 క్యూసెక్కుల నుండి 44,000 క్యూసెక్కులకుపెంచారు వర్షాలు పడతాయనే ఆశతో పంటలు వేసుకునే రైతులు, నీరు అందకపంటలు ఎండి పోయి తీవ్రంగా నష్టపోతున్నారూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రూ. 2,385 కోట్లతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అర్థాంతరంగా ఆగిపోవడం వెనుక తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల మధ్య జరిగిన రహస్య ఒప్పందమే.కారణం తెలంగాణ ప్రయోజనాల కోసం నేను చంద్రబాబుని కలిసి అభ్యర్థించాను, నాకోరిక మేరకు ఆయన ఈ ప్రాజెక్టును నిలిపివేశారు అని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా గర్వంగా చెప్పాడు గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన 17 మెడికల్ కాలేజీల్లో 10 కాలేజీలను చంద్రబాబు అమ్మేయాలని చూశాడు, దానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా కోటిసంతకాలు సేకరించినిలు పుదల చేశారాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కోసం అదేస్ఫూర్తితో పోరాడుతాం దీని కోసం ఇప్ప టికే జిల్లా స్థాయి సమావేశాలు ప్రారంభించాం ,నియోజకవర్గ స్థాయి,మండల స్థాయి,గ్రామ స్థాయి వరకు ఈఉద్యమాన్ని తీసుకెళ్తాం ఈ కార్యక్ర మానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన రైతులకు,రైతు సంఘాల నాయకులకు,వైఎస్ఆర్ సీపీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాధనే ధ్యేయంగా పనిచేస్తాం